తెలంగాణ
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ సంపుటి : 2 సంచిక : 180 సోమవారం 5 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

2029లోనూ ఎన్డీఏదే
విజయం
కేంద్ర హోంమంత్రి అమీత్‌షా

న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** ఈ ఏడాది మే నెలలోనే లోక్‌సభ ఎన్నికలు-2024 జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. విపక్షాలు గతంతో పోల్చితే పుంజుకున్నప్పటికీ ప్రతిపక్ష పాత్రకే పరిమితమవ్వాల్సి వచ్చింది. ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలల పూర్తికావొస్తోంది. అయితే 2029లో జరగబోయే 2029 లోక్‌సభ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీ దేశానికి నాలుగోసారి దేశ ప్రధాని అవుతారని, ఇక విపక్ష ఇండియా కూటమి ప్రతిపక్షంలోనే కూర్చుంటుందని జోస్యం చెప్పారు. చండీగఢ్‌లో నీటి సరఫరా ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పాదలుచుకున్నా ఆందోళన చెందవద్దంటూ బహిరంగ సమావేశానికి హాజరైన కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. 2029లో కూడా ఎన్డీయే అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాల సీట్లు పెరగడంపై మాట్లాడుతూ.. 'కొంత విజయంతో' ఎన్నికల్లో గెలిచినట్లు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోనూ బీజేపీనే అత్యధిక సీట్లు దక్కించుకుందని పేర్కొన్నారు. "కొంత విజయంతో మేము ఎన్నికల్లో విజయం సాధించేశామని వారు (ప్రతిపక్షాలు) భావిస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చాయని వారికి తెలియదు" అని అమిత్ షా విమర్శించారు. అనిశ్చితిని సృష్టించాలని భావిస్తున్న

2 లో

రాహుల్‌ని అరెస్ట్ చేసే
దమ్ముందా
బీజేపీకి సవాల్ విసిరిన కాంగ్రెస్ నేత

ఢిల్లీ,**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఈడీ టార్గెట్ చేసిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు బీజేపీకి సవాల్ విసిరారు. ఆ పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఢిల్లీలో మాట్లాడుతూ.. రాహుల్‌ని ఈడీ అధికారులు అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆయన్ని అరెస్ట్ చేసే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. అరెస్ట్ చేస్తే బీజేపీ శవపేటికకు అరెస్టే చివరి మేకు అవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో చక్రవ్యూహ ప్రసంగం తరువాత దర్యాప్తు సంస్థలు రాహుల్‌పై నిఘా పెట్టాయని ఆయన ఆరోపించారు.

రాహుల్ ఏమన్నారంటే..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనపై దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో 'చక్రవ్యూహం' అంటూ తాను

2 లో

వయనాడ్ ఘటనను
జాతీయ విపత్తుగా
ప్రకటిస్తారా
కేంద్ర మంత్రి ఏమన్నారంటే?



వయనాడ్,**తెలంగాణ ముచ్చట్లు :** కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడటంతో 350 మందికిపైగా ప్రజలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇంకా 200 మంది ఆచూకీ లభించలేదు. ఘటనా ప్రాంతాలను కేంద్ర మంత్రి సురేష్ గోపి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు భరోసా ఇచ్చారు. వయనాడ్‌లోని సహాయక శిబిరాలు, క్షతగాత్రులతో నిండిపోయిన విమ్స్ ఆసుపత్రిని కూడా గోపీ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ

2 లో

మధ్యాహ్న భోజనం
ఇలాగేనా..?
సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని కారం మెతుకులతో పెట్టడం అమానుషమని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంత బాధ్యతారాహిత్యామా..?

"నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకొన్నారు. ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అటకెక్కించిన ప్రభుత్వం, ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామాగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను, కార్మికుల జీతాలను చెల్లించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలి" అని హరీష్‌రావు

2 లో

ఉద్యోగాల క్యాలెండర్ కాదు
ఉత్తుత్తి క్యాలెండర్

హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో రాకేశ్‌రెడ్డి మీడియాతో

2 లో

ఫోర్త్ సిటీ వెనుక
కాంగ్రెస్ భూదందా
మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూ దందా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి... రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు బండి సంజయ్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ... ధరణి పేరుతో దాదాపు రూ.2 లక్షల కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. దేశంలోనే అతిపెద్ద స్కాం ధరణి

2 లో

తెలంగాణలో బీజేపీకి
మంచి భవిష్యత్తు ఉంది

హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో తమ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు బీజేపీ కార్యాలయానికి బీఎల్ సంతోష్ వచ్చారు. పార్టీ ప్రధాన కార్యదర్శులతో బీజేపీ అగ్రనేత సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కమలం నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో బీఎల్ సంతోష్

2 లో

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

తెలంగాణ రాజకీయాలకు "శుభ శ్రావణం"..

ఆషాఢ మాసం వెళ్లిపోయి మంచి ముహూర్తాలకు నెలవైన శ్రావణ మాసం తెలంగాణ రాజకీయాలకు శుభ శ్రావణంగా మారనుంది.. మరీ ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకు సంతోషం తేనుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఇప్పటికే 8 నెలలైనా పూర్తి స్థాయిలో పదవుల పందేరం జరగలేదు. కాంగ్రెస్ లో సీఎం స్థాయికి సమానమైన టీపీసీసీ అధ్యక్షుడి నియామకం చివరి వరకు వచ్చి పెండింగ్ లో పడింది. కీలక నేతలందరూ ఢిల్లీకి చేరి.. నేడో, రేపో నియామక ప్రకటన వెలువడుతుంది అనగా అనూహ్యంగా నిలిపివేశారు. శ్రావణ మాసంలో టీపీసీసీ అధ్యక్షుడి నియామక ప్రకటన ఉంటుందని భావించవచ్చు. మంత్రులెవరో? తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నాలుగు జిల్లాలకు ప్రాతినిధ్యమే లేదు. అందులో కీలకమైన హైదరాబాద్ కూడా ఉంది. ఇక ఆరు ఖాళీలకు కాను నలుగురిని ఈ శ్రావణ మాసంలోనే భర్తీ చేయనున్నట్లు సమాచారం అందుతోంది. సీఎం రేవంత్ అమెరికా పర్యటన నుంచి తిరిగొచ్చాక మంత్రివర్గ విస్తరణ ఉంటుందని చెబుతున్నారు. బహుశా టీపీసీసీ చీఫ్ అధ్యక్ష పదవిని, సామాజిక వర్గాల వారీ సమతుల్యతను చూసుకుంటూ ఈ నియామకాలను చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఉన్న మంత్రుల్లో ఎవరినైనా టీపీసీసీ చీఫ్ గా పంపే ఆలోచన చేస్తే.. ఆ మేరకు ఏర్పడే ఖాళీని భర్తీ చేయడమూ కీలకమే. ఆ తర్వాత మిగిలిపోయిన నామినేటెడ్ పదవులకూ ఎంపికలు చేపడతారేమో చూడాలి. మరోవైపు అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్ విప్ ఎవరనేది నియామకం జరగలేదు. నలుగురు విప్ లను ప్రకటించినా.. మూడుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగినా చీఫ్ విప్ ఎవరో అనేది స్పష్టం కాలేదు. శ్రావణ మాసంలో చీఫ్ విప్ నూ నియమిస్తారేమో చూడాలి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందా? సరిగ్గా ఏడాది కిందట.. తెలంగాణ అధ్యక్షుడిని మార్చింది బీజేపీ. దీంతో ఆ పార్టీ విజయావకాశాలు దెబ్బతిన్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లకు పరిమితమైంది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో 8 స్థానాలు నెగ్గి పట్టు చాటింది. ఈ క్రమంలోనే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్రంలో పూర్తిస్థాయి మంత్రి అయ్యారు. మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కు సహాయ మంత్రి పదవి దక్కింది. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి మార్పు ఉంటుందని చెబుతున్నారు. కిషన్ రెడ్డి, సంజయ్ కాకుండా కొత్త నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగిస్తారేమో చూడాలి. అయితే, పలు రాష్ట్రాల్లో అధ్యక్షుల మార్పు, ఎన్నికలు, బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక దీనితో ముడిపడి ఉంది. అసెంబ్లీలో అధికారం కోల్పోయి, లోక్ సభలో ప్రాతినిధ్యమే లేకుండా పోయిన బీఆర్ఎస్ లో మాత్రం శ్రావణ శుభాలు కనిపించడం లేదు. బహుశా ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయి ఐదు నెలలుగా జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభిస్తే వారికి అదే శుభకరం అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

గోడ కూలి 9 మంది చిన్నారులు మృతి

ఇద్దరికి గాయాలు

శివలింగాన్ని తయారు చేయడానికి షాపురా ప్రాంతంలోని హర్దోయ్ శివాలయం వద్ద పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు గుమిగూడారు. అక్కడ సావన్ మాసంలో శివుని ఆరాధనతో పాటు భగవత్ కథ కూడా నిర్వహిస్తారు. విద్యార్థులు శివలింగాన్ని తయారు చేస్తున్న ఆలయ ప్రాంగణానికి సమీపంలోనే మల్లు కుష్వాహ అనే వ్యక్తికి పురాతనమైన ఇల్లు ఉంది. ఆ క్రమంలోనే భారీ వర్షాలకు 50 ఏళ్ల నాటి ఇంటి గోడ ఆకస్మాత్తుగా కూలిపోయి పెను ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 9 మంది చిన్నారులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈవిషాద ఘటనమధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో చోటుచేసుకుంది. మరణించినవారిలో10నుంచి14ఏళ్లలోపు చిన్నారులు ఉన్నారు.

రూ.2 లక్షల సాయం

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఈ ఘటనపై విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గోపాల్ భార్గవ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు త్వరగాప్రారంభించాలని ఆదేశించారు. ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ బాధితుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

పిల్లల పరిస్థితి

ఆదివారం కావడంతో సాగర్‌లోని పాఠశాలలకు సెలవు. దీంతో శివలింగాన్ని తయారు చేసేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఘటనలో మరణించిన చిన్నారుల్లో దివ్యాన్ష్, వంశ్, నితేష్, ధ్రువ్, దివ్యరాజ్, సుమిత్ ప్రజాపతి, ఖుషి, పర్వ్ విశ్వకర్మ అనే అమాయక చిన్నారులు ఉన్నారు. అదే సమయంలో గాయపడిన వారిలో కొంతమంది పిల్లల పరిస్థితి విషమంగా ఉందని, వారికి చికిత్స కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

అని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ బాటలో నడుస్తూ వేల కోట్ల ఆస్తులను దోచుకునేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు.

హిందువుల పండుగలకు పైసలివ్వరు

"తెలంగాణ అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు... తమ ఆడబిడ్డలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు. బోనాల పండుగ వెనుక పెద్ద చరిత్ర ఉంది. బోనం పండుగకు సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. కానీ ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం నిధులివ్వదు. హిందువుల పండుగలకు పైసలివ్వరు.సెక్యులరిజం పేరుతో ఒక మతానికే కొమ్ముకాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. రంజాన్‌కు రూ.33 కోట్లు, హిందువులను చంపిన తబ్లిగీ జమాతే సంస్థకు రూ.2 కోట్ల 40 లక్షలు విడుదల చేసిన కాంగ్రెస్ అదేదో ఘన కార్యంగా చెప్పుకోవడం సిగ్గు చేటు. హిందువుల పండుగలంటే అంత చులకనా? బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ఎంఐఎం పార్టీకి కొమ్ము కాస్తోంది" అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాపై మతతత్వ ముద్ర..?

"ఎంఐఎం విషయాన్ని ఎత్తిచూపితే నాపై మతతత్వ ముద్ర వేయాలని చూస్తున్నారు. ఇలానే వ్యవహరిస్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టడం ఖాయం. ఎంఐఎం పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ నేతలు నట్టేటా మునగడం ఖాయం. 15 నిమిషాలపాటు సమయమిస్తే హిందువులను నరికి చంపుతానన్న మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని తీసుకెళ్లి కొడంగల్‌లో పోటీ చేయిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించడం సిగ్గు చేటు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు ఆలోచించాలి.

నిరంతరం బీజేపీని విమర్శించడం మానుకోవాలి. కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించాలి. తెలంగాణ అభివృద్ధికి మేం పూర్తిగా సహకరిస్తాం. కలిసికట్టుగా పనిచేసి నిధులు తీసుకువద్దాం.

మధ్యాహ్న భోజనం ఇలాగేనా..?

కోరారు.

జాబ్ క్యాలెండర్ చూసి నవ్వుతున్నారు: రాకేశ్‌రెడ్డి

మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగాల క్యాలెండర్ కాదు...ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు.

ప్రజాపాలన అంటే ఇదేనా..?

ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచడంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

యువతను మోసం చేశారు: కేటీఆర్

మరోవైపు.. పోరాటాలు తమకు కొత్తేం కాదని.. కాంగ్రెస్ నేతలు బూతులు తిట్టినా, అవమానించినా ప్రజా సమస్యలపై సర్కారును నిలదీస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 'పోరాటం మాకు కొత్త కాదు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి రాహుల్ గాంధీ తెలంగాణ యువతను మోసం చేస్తున్న విధానంపై అవసరమైతే ఢిల్లీకి వచ్చి మిమ్మల్ని ఎండగడతాం. వదిలిపెట్టం.. మీరు బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటాం. నిలదీస్తూనే ఉంటాం' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటిస్తారా

విపత్తుగా ప్రకటించేందుకు న్యాయపర అంశాలను పరిశీలిస్తున్నాం. జాతీయ విపత్తుగా ప్రకటించేందుకు కేంద్రం సుముఖంగా ఉంది. జాతీయ విపత్తుగా ప్రకటించాలంటే, చట్టపరమైన అంశాలను ముందుగా విశ్లేషించాలి. ప్రస్తుతం మా దృష్టంతా బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి, మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ఉంది. కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అంచనా వేస్తోంది. సర్చ్ ఆపరేషన్ కోసం మరిన్ని బలగాలు అవసరమైతే కేరళ సర్కార్ కేంద్రాన్ని సంప్రదించాలి" అని గోపి సూచించారు.విపక్షాల డిమాండ్.. కేరళ ఘటనలో వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు తనను తీవ్రంగా కలిచివేశాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆగస్టు 1న ఆయన తన సోదరి, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి వయనాడ్‌లోని ముండక్కై, చురాల్‌మల, అట్టమల, మెప్పాడి గ్రామాల్లో పర్యటించారు. బాధితులను పునరావాసలకు తరలిస్తున్న ప్రక్రియతోపాటు, వారికి అందుతున్న చికిత్సపై కూడా రాహుల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 'వయనాడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆ దృశ్యాలు హృదయాన్ని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మా నాన్న చనిపోయినప్పుడు ఎలా ఉండేదో.. ఇప్పుడు అలాంటి బాధనే ఎదుర్కొంటున్నాను. నా దృష్టిలో ఇది జాతీయ విపత్తే" అని రాహుల్ భావోద్వేగంతో అన్నారు. ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాల్లో, ఆస్పత్రుల్లో బాధితులతో మాట్లాడారు. "దేశం మీ వెన్నంటే ఉంది.." అంటూ వారికి ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇది బాధాకరమైన పరిస్థితి అని.. పినరయి ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలా సాయం చేయడానికి కట్టుబడి ఉందని చెప్పారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు.

జాతీయ విపత్తు గురించి..

2005, మే 30న కార్యనిర్వహక ఉత్తర్వుల ద్వారా ప్రధాని ఛైర్మన్‌గా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థను ఏర్పాటుచేశారు. దీన్ని అప్పటి యూపీఏ ప్రభుత్వం 'ప్రకృతి వైపరీత్యాల నష్ట నివారణ' పేరుతో పార్లమెంటులో ప్రవేశపెట్టింది. 2005, డిసెంబరు 23న దీనికి ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. 2006, జనవరి 9న దీనిపై రాష్ట్రపతి సంతకం చేశారు. 2006, సెప్టెంబరు 27న చైర్మన్, తొమ్మిది మంది సభ్యులతో కూడిన జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అమల్లోకి వచ్చింది. అయితే ఓ ఘటనను జాతీయ విపత్తుగా పరిగణించాలంటే దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి.

2029లోనూ ఎన్డీఏదే విజయం

వ్యక్తులు ప్రభుత్వం నడవదంటూ పదే పదే వ్యాఖ్యానిస్తున్నారని విమర్శంచారు.

ప్రతిపక్షాలకు అమిత్ షా సూచన ఇదే..

ప్రతిపక్షంలో ఉండి సమర్థవంతంగా పని చేయడం నేర్చుకోండంటూ విపక్షాల ఇండియా కూటమికి అమిత్ షా సలహా ఇచ్చారు. తమ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని పూర్తి చేసుకుంటుందని, తదుపరి అధికారం కూడా తమదేనని ప్రతిపక్ష మిత్రులకు చెప్పాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి సిద్ధంగా ఉండాలని, ప్రతిపక్షంలో సమర్థవంతంగా పనిచేయడం నేర్చుకోండంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాగా లోక్‌సభ ఎన్నికలు -2024లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుంది. 2019లో ఒంటరిగా 303 సీట్లు సాధించిన ఆ పార్టీ ఈసారి గణనీయ సంఖ్యలో స్థానాలను కోల్పోయింది. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రధానంగా జేడీయూ, టీడీపీ మిత్రపక్షాలపై ఆధారపడింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అంచనాలకు మించి 99 స్థానాలు దక్కించుకుంది. 2019లో 52 స్థానాలకే పరిమితమవ్వగా ఈసారి గణనీయంగా పుంచుకుంది.

ఉద్యోగాల క్యాలెండర్ కాదు

మాట్లాడుతూ... ఉద్యోగాల క్యాలెండర్ కాదు...ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు. ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచడంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

యువతను మోసం చేశారు: కేటీఆర్

మరోవైపు.. పోరాటాలు తమకు కొత్తేం కాదని.. కాంగ్రెస్ నేతలు బూతులు తిట్టినా, అవమానించినా ప్రజా సమస్యలపై సర్కారును నిలదీస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 'పోరాటం మాకు కొత్త కాదు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి రాహుల్ గాంధీ తెలంగాణ యువతను మోసం చేస్తున్న విధానంపై అవసరమైతే ఢిల్లీకి వచ్చి మిమ్మల్ని ఎండగడతాం. వదిలిపెట్టం.. మీరు బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటాం. నిలదీస్తూనే ఉంటాం' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

జాబ్ లెస్ క్యాలెండర్..

తన అరెస్టుకు సంబంధించిన ఫొటోను షేర్ చేశారు. 'ప్రభుత్వం ఏర్పడి 8 నెలలైనా ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాలు సున్నా. జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. మరోసారి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు వచ్చి యువతను కలిసి మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో చెప్పండి' అంటూ మరో పోస్టులో రాహుల్ గాంధీని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ అశోక్‌నగర్‌కు వచ్చి యువతతో మాట్లాడిన వీడియోను షేర్ చేశారు.

తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉంది

మాట్లాడుతూ.. బీజేపీ నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.ప్రజా సమస్యలపై తీసుకున్న పోరాటాలపై ఆరా తీశారు. పార్టీ బలహీనంగా ఉన్న చోట మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలపై పోరాటం చేయాలని అన్నారు. ప్రజలకు అండగా ఉండాలని చెప్పారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో గోషమహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో బీఎల్ సంతోష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం పార్టీ పరిస్థితిపై ముఖ్య నేతలతో బీఎల్ సంతోష్ మాట్లాడారు.

6న ఆఫీస్ బేరర్స్ మీటింగ్

బీజేపీ పదాధికారుల సమావేశం ఈనెల 6న కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. తాజా రాజకీయాలు, రుణమాఫీ, నిరుద్యోగుల సమస్యలు, మహిళా సమస్యలపై పదాధికారులు చర్చించనున్నారు. ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొననున్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఘనంగా చేయనున్నారు. ఈ వేడుక కోసం బీజేపీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాహుల్‌ని అరెస్ట్ చేసే దమ్ముందా

చేసిన ప్రసంగం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదన్నారు. ఆ ప్రసంగం నేపథ్యంలో త్వరలోనే తనపై ఈడీ దాడులకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. 'ఆ ఇద్దరిలో' ఒకరికి తన చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదని తెలుస్తోందని, అందువల్లే తనపై దాడులకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పనిచేస్తున్న కొంతమంది తెలిపారని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ దాడుల కోసం ఎదురుచూస్తున్నా. చాయ్, బిస్కట్లు సిద్ధంగా ఉంచండి' అని ఈడీ డైరెక్టరేట్ ఖాతాను ట్యాగ్ చేస్తూ రాహుల్ గాంధీ శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : దార్లపాక రాజేష్

మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ విజయం చారిత్రాత్మకమైనది

- మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు పానుగంటి సురేష్ కుమార్

జిల్లా ప్రజలు తెలంగాణ ముచ్చట్లు: మాదిగల చిరకాల ఎస్సీ వర్గీకరణ పై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమ పోరాటానికి దక్కిన విజయం చారిత్రాత్మకమైనదని మాజీ ఎంఆర్పీఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రెసిడెంట్ పానుగంటి సురేష్ కుమార్ అన్నారు. ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సాధించిన అభినవ అంబేద్కర్డా నీకు పాదాభివందనం. ఎన్నో ఏళ్లుగా విద్యకు ఉద్యోగానికి రాజకీయానికి అవమానాలకు ఇబ్బందులకు గురవుతున్న జాతిని గుండెకు అద్దుకొని కారు చీకట్లో ఉద్యమాన్ని మొదలుపెట్టి గల్లీ నుంచి ఢిల్లీ వరకు పెక్కటిల్లెల లక్షలాది మందితో సభలు నిర్వహించి సుదీర్ఘ 30 ఏళ్ల కాలం పాటు పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ గారి సహకారంతో కేంద్రంలో సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ రాష్ట్రాలకు ఆర్డినెన్స్ పంపడం అనేది చారిత్రార్థకమైన విషయం ఈ ఎమ్మార్పీఎస్ సుదీర్ఘమైన పోరాటంలో అసెంబ్లీ ముట్టడిలో పార్లమెంటు ముట్టడిలో కలెక్టరేట్ ముట్టడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మరి ఇన్నేళ్లుగా అవమానాలకు కష్టాలకు నష్టాలకోరుస్తూ ఉద్యమాన్ని నడిపిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక ధన్యవాదాలు అందులో నేను పదేళ్లుగా ఎమ్మార్పీఎస్ పోరాటంలో పాల్గొని జైల్లోకి వెళ్లి కేసులు పడి ఇబ్బందుల పడి ఒక్కొక్క తాలూకాకు ఇన్చార్జిగా పనిచేసి రాస్తారోకోలు, ధర్నాలు ముట్టడిలో ఆమరణ దీక్షలు నిరాహార దీక్షలు పాదయాత్రలు చేసి జాతి శ్రేయస్సులో భాగమైనందున ఒక ఉద్యమకారుడుగా నేను కూడా సంతోషపడతా ఉన్నా ఇందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు అఖిలపక్షను ఒప్పించి ఢిల్లీకి వెళ్లి తక్షణమే వర్గీకరణ చేయాలని చెప్పి మోడీ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది అందుకు ప్రత్యేకంగా కేసీఆర్ గారికి కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్ని పార్టీల ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రులకు ప్రతిపక్ష పార్టీ నాయకులకు పేరుపేరునా ఎమ్మార్పీఎస్ మరియు టిఆర్ఎస్ పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

Collector - Jayashankar Bhupalapalli
Pri Secy, MA&UD Dept. Telangana
Collector - Wanaparthy
Collectorate - Warangal
Collector - Nagar Kurnool
Self View

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి, భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్. పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్దీకరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్. స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి, సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్. మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/ మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్. సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్. ప్రోసీడింగ్లు జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్. సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్. కింద ఉన్న దరఖాస్తులను మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఎల్. ఆర్. ఎస్. ప్రక్రియ సూచించి సమయంలోగా పూర్తి చేయుటకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఆవిష్కరణలకు జె.యన్.టి.యు (టి.బి.ఐ) ప్రశంసలు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సృజనాత్మకతే నూతన ఆవిష్కరణలకు మూలమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్ జె.యన్.టి.యు. క్యాంపస్లో టెక్నాలజీ బిజినెస్ ఇన్ క్యుబేటర్ (టి.బి.ఐ.) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పార్క్ 1.0 సదస్సుకు స్థానిక యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఎంపిక అవ్వడం, రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ప్రశంసలుపొందటం పట్ల కృష్ణ విద్యార్థులను అభినందించారు. గత మార్చ్ నెలలో స్పార్క్ 1.0 పేరుతో విద్యార్థులనుండి ఆన్లైన్లో ఆవిష్కరణలను జె.యన్.టి.యు ఆహ్వానించింది. రాష్ట్ర స్థాయిలో 63 గ్రూపులు పంపగా యస్.బి.ఐ.టి. నుంచి 8 ఆలోచనలు పంపామని, ఇందులో చివరి దశకు 3 ఆవిష్కరణలు చేరి ప్రశంసలు అందుకున్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులతో రానున్న రోజులలో రాష్ట్ర స్థాయిలో జె.యన్.టి.యు. స్టార్టప్ సమ్మిట్ నిర్వహిస్తారని వారు తెలిపారు. అకాడమిక్స్ తో పాటుగా ఇన్నోవేషన్, ఇన్యుబేషన్, ఎంటర్ప్రెన్యువర్షిప్ మరియు స్టార్టప్ల పై నిరంతరం విద్యార్థులకు అవగాహనా కల్పిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసామని, తరగతి గదులలో పాఠాలతో పాటు నూతన ఆవిష్కరణలపై సమగ్ర వివరాలను విద్యార్థులకు అందిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థుల ఆలోచనలు వినూత్నకంగా ఉండటం, ప్రశంసలు అందుకోవటం తమకు గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ మరియు ఇనక్యుబేషన్ సెల్ ఇన్చార్జి డా? యస్. శ్రీనివాసరావు, డా? స్ఫూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఎ. సురేష్ కి పాత్రికేయుల శుభాకాంక్షలు

వేలేరు, తెలంగాణ ముచ్చట్లు : వేలేరు నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏ సురేష్ ను ఆదివారం వేలేరు మండల పాత్రికేయ మిత్రులు జంపాల అఖిల్, మొగిలిచర్ల శ్రీనివాస్, రేసు మధు, ఇజ్జగిరి లింగం లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేద్దాం అని తెలిపారు.

మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కందుల చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ బిఆర్ఎస్ నాయకులు వారి భౌతిక దేహానికి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మాజీ ఉప సర్పంచ్ నగేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం

- మాది రైతు పక్షపాత ప్రభుత్వం - అందుకే వరుణదేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు - కేసీఆర్ ధరణి తో రైతులు పదేళ్లు గోస పడ్డారు - సాగు భూముల పరిష్కారానికి ఆదర్శంగా మేము త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం - రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి - పాలేరు రిజర్వాయర్ నుంచి పాతకాల్వకు, భక్త రామదాసు ప్రాజెక్టు నుంచి ఆయా మండలాలకు సాగు జలాలు విడుదల చేసిన శీనన్న

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలోమొక్కనాటాక..మీడియా తో మాట్లాడారు.రాష్ట్రంలో ఇంది రమ్మ ప్రభుత్వం వచ్చాక.. దేవతల దీవెనలు కూడా దక్కి..మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ ఎస్ పీ అధికారులను ఆదేశించారు.

రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్షమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే రూ.31 వేల కోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వ%శీ% మరొకటి లేదని తెలిపారు.

అప్పుడంతా భారమే..

గత బీఆర్ఎస్ పాలనలో రూ. 7లక్షల 16 వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16, 17 గంటలు కష్టపడుతూ.. ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

ధరణి.. ఇక బంగాళాఖాతంలోకే..

గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి.. రైతులను నిలువునా ముంచేలా.. ధరణి ని ప్రవేశపెట్టి రైతులను గోస పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దీనిని బంగాళాఖాతంలో కలిపేస్తామని.. అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్వే చేపట్టి.. అందరికీ ఆమోదయోగ్యంగా.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే సరికొత్త పథకాన్ని త్వరలోనే ప్రవేశపెడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో..: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, బోడా మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో సూర్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని, రాజుపేటలో విజయ రెడ్డి కుటుంబాన్ని, జుజ్జుల్ రావుపేటలో శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాలను, కూసుమంచిలో చెన్ను వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత క్యాంపు పోస్టర్ ను రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నేలకొండపల్లి మండలంలో చావా లెనిన్ బాబు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనంతనగర్ లోని గురుకుల పాఠశాలలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులపై సీఎం అనుచిత వ్యాఖ్యాలు దురదృష్టకరం

-వనపర్తి కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమ్మేళనం లో ప్రవేట్ ఉపాధ్యాయుల పై తెలంగాణా రాష్ట్ర సీఎం అనుచిత వ్యాఖ్యాలను వనపర్తి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు.గౌరవ హెూదా లో ఉండి ప్రవేటు విద్యా సంస్థ లో విద్యార్థు లకు విద్యా బుద్దులు నేరుపే ప్రైవేట్ ఉపాధ్యాయులను ఇంటర్, డిగ్రీ లు ఫెయిల్ అయిన వారు విద్యాను బోధిస్తున్నారు అనడం పట్ల ముఖ్యమంత్రి గారికి విద్యాశాఖ పై ఇంత వరకు అవగాహన ఉందని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల పై చిలుకు ప్రవేట్ ఉపాధ్యాయుల ఆత్మ గౌరవ%శీ% దెబ్బ తినేలా సీఎం వ్యాఖ్యా లున్నాయి.. 30 వేల ప్రభుత్వ పాఠశాల లో 26 లక్షల విద్యార్థుల విద్యను అభ్యశిస్తున్నారు. 10 వేల ప్రవేట్ పాఠశాల లో 32 లక్షల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అంటూన్నారు. సీఎం గారు విద్యాశాఖ అధికారులతో ఒక్కసారి ప్రైవేట్ పాఠశాల లో విద్యా ను బోధిస్తున్న విద్యా అర్హతలను తెలుసుకో%శీ%డి.. ప్రభుత్వా లు మారుతున్నాయి కాని ప్రవేట్ ఉపాధ్యాయులను ఓటు బ్యాంకు లా చూస్తున్నారే తప్ప వారి సమస్యల ఏ ప్రభుత్వం మాట్లాడిన దాఖలాలు లేవు. చేసే పనికి తీసుకొనే జీతానికి సంబంధం లేదు. ప్రభుత్వం ఉపాధ్యాయునిగ కొనసాగాలని అంటే %ఱాజ% అనే పరీక్ష అర్హత టెస్ట్ ద్వారా మెరిట్ బేస్ ప్రకారం ఉద్యోగం ఇస్తారు. ప్రభుత్వ మరియు ప్రవేట్ ఉపాధ్యాయులకు %ఱాజ% పరీక్షలో మాత్రమే వ్యాత్యాసం. ప్రవేట్ పాఠశాల లో కూడా గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారు ఉన్నారు ఆ విషయాన్ని సీఎం గ్రహించాలి. ప్రస్తుత పోటీ ప్రపంచం లో మనుషులు ఎక్కువ జాబ్ లు తక్కువ కుటుంబ భారం మోస్తూ నోటిఫికేషన్ ల పై స్పష్టత ఉ%శీ%డనప్పుడు రిజర్వేషన్ లో మార్కులు పోయిన అన్ని అర్హత లు ఉండి జాబ్ రాని వారు ప్రవేట్ విద్యా సంస్థ లో విద్యా బోధన ద్వారా విద్యార్థులను నేడు సమాజాని ఉన్నత వ్యక్తులు తీర్చిదిద్దుతున్నారు. మరి ప్రదానం గా వారి పిల్లలు ఎక్కడ చదువుతున్నారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపా రు.ఉన్నత భాద్యత హెూదా లో ఉండి సీఎం మాట్లాడటం సరికాదు వీలైతే ప్రైవేట్ ఉపాధ్యాయులకు సహాయం చెయ్యండి. డిగ్రీలు చేత పట్టుకొని ప్రభుత్వం మీద ఆధార పడకు%శీ%డా నాలుగు గోడల మధ్య జీవితాలని ప్రవేట్ ఉపాధ్యాయులు వెళ్ళదిస్తున్నారని తెలిపారు.

కబ్జాదారులను బొక్కలో వేయండి

- రైతుల భూములను ఆక్రమించుకునే వారిని వదలొద్దు
- ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకొండి
- గంజాయి విక్రయాలపైనా ఉక్కు పాదం మోపండి
- సీపీ సునీల్ దత్ కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు

ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని... వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాలు.. వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీన్ని అంతమొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ ఠాణాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఖచ్చితంగా అమలవ్వాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన తీర్పును స్వాగతించిన దళిత నాయకులు

వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని తీర్పు వెల్లడించడంతో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ పెద్దమందడి మండల దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెద్దమందడి మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం దగ్గర మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ %్గుజ% వెంకటస్వామి మాజీ మార్కెట్ చైర్మన్ ఎన్.శివశంకర్ కురుమూర్తి మాజీ సర్పంచ్ కె నాగరాజు ఎంఆర్పిఎస్ నాయకులు నత్తి మన్యం ఎంఆర్పిఎస్ కో కాన్వీనర్ అర్జునయ్య ఎంఆర్పిఎస్ నాయకులు నత్తి చంద్రయ్యమాజీ సర్పంచ్ మద్దిలేటి మాజీ సర్పంచ్ కుర్మయ్య మాజీ ఎంపీటీసీ ఎం సురేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కర్ణాకర్ రాజు అల్వాల రాజు శేఖర్ వెల్టూర్ అంజి రవి గట్టురాజశేఖర్ సాయిబాబా రాజు కృష్ణ స్వామి నరసింహ శివ వెంకటస్వామి శ్రీనివాసులు గోపాల్ మద్దిగట్ల చంద్రయ్య మండలంలోని వివిధ గ్రామాలలోని దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : పొన్నెబోయిన రాజేష్
తెలుగు దిన పత్రిక

జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులకు మంత్రి పొంగులేటి నివాళి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల అనారోగ్యంతో సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రాణా లొదలగా.. అది తట్టుకోలేక ఆయన సతీమణి ప్రేమలత హఠాన్మరణం చెందడంతో.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం బిల్లుపాడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. ఆ దంపతుల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ.. తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి.. ధైర్యం చెప్పారు.

నారాయణపురం గ్రామంలో..: రెడ్డెం వీర నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయన చిత్రపటం వద్ద మంత్రి పొంగులేటి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు రఘుపతి రెడ్డి, కాప సుధాకర్, రాయల రాము, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యేర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, జనార్దన్ రెడ్డి, తూము వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా,కాస్ట్రో,భగత్ సింగ్ సహచరుల స్నేహన్ని నేటి స్నేహితులు ఆదర్శంగా తీసుకోవాలి

-ఉద్యోగాల ఖాళీలతో కూడిన స్పష్టమైన ఉద్యోగ క్యాలెండర్నీ ప్రకటించాలి -డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ డిమాండ్

అందరికి విద్య
అందరికి ఉపాధి
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య
DYFI

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు సమాజ మార్పుకై విప్లవ సాధనలో నిజమైన స్నేహితులుగా కలిసి ప్రయాణించిన చేగువేరా,కాస్ట్రో,భగత్ సింగ్ సహచరుల స్నేహన్ని నేటి స్నేహితులు ఆదర్శంగా తీసుకోవాలనీ, అసెంబ్లీలో ఉద్యోగాల ఖాళీలతో కూడిన లెక్కలతో సహా స్పష్టమైన నిరుద్యోగ క్యాలెండర్ నీ ప్రకటించాలనీ, రెండు లక్షల ఉద్యోగాలను ప్రకటించాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ డిమాండ్.స్థానిక కామేపల్లి గుండా.బిక్షారెడ్డి భవన్ లో డి.వై.యఫ్.ఐ కామేపల్లి మండల కమిటీ సమావేశం మండల నాయకులు రాంబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి స్నేహితులు జీవితంలో వచ్చే సమస్యలను, అభివృద్ధిలో కలిసి ఐక్యంగా ముందుకు సాగాలని సమాజ అభివృదిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.అలా సమాజ మార్పుకై విప్లవ సాధనలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిజమైన స్నేహితులుగా కలిసి ప్రయాణించిన చేగువేరా,కాస్ట్రో,భగత్ సింగ్ సహచరుల స్నేహన్ని నేటి స్నేహితులు ఆదర్శంగా తీసుకోవాలనీ ఆయన పిలుపునిచ్చారు.అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగ క్యాలెండర్ అస్పష్టంగా ఉందని, మొత్తం ప్రభుత్వ శాఖలలో ఖాళీల లెక్కలను ఉద్యోగ క్యాలెండర్ లో ఎక్కడా చూపించలేదనీ, వెంటనే మరల అసెంబ్లీలో అసెంబ్లీలో ఉద్యోగాల ఖాళీలతో కూడిన లెక్కలతో సహా స్పష్టమైన నిరుద్యోగ క్యాలెండర్ నీ ప్రకటించాలనీ, రెండు లక్షల ఉద్యోగాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉపేందర్,నరేష్,సురేష్, ప్రవీణ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అందాలి

-జిల్లా డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు ని తమ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పులిగల మాధవరావు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జిల్లా డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్ జనగం కోటేశ్వరరావు మరియు కాంగ్రెస్ నాయకులు శేఖర్ తదితరులు కలిసి పంట రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరగాలని వినతి పత్రం ఇచ్చినారు ఏజెన్సీ ప్రాంతాలలో ధరణి పోర్టల్ రాకమునుపు అడంగల్ పహాని మాన్యువల్ పాహాని ల ఆధారంగా వివిధ బ్యాంకులు పంట రుణాలు ఇచ్చారు ఆ రుణాలను రైతులు రెన్యువల్ చేసుకుంటూ వస్తూ ఉన్నారు. ఆదివారం నాడు ఎన్నికల వాగ్దానాలలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినది గెలిచిన మూన్నాళ్ళకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం రైతుశ్రేయస్సేపరమావధిగా భావించి ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీకి పూనుకున్నది మొదటి విడత రెండో విడత లక్ష 50 వేల వరకు రుణాలు మాఫిచేసినది. ప్రభుత్వం పట్టాదారు పాసుబుక్ ఉన్నటువంటి వారికే వర్తించేటటువంటి విధంగా సర్కులర్ జారీ చేసినది దీనివలన ఏజెన్సీ మండలాలు జిల్లాల లోని రైతులకు కొంత అన్యాయం జరుగుతుంది. కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ఒకే సారి రెండు లక్షల రుణమాఫీ రుణము తీసుకున్నటువంటి ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా మాఫీ చేసి ఉన్నారు. గత ప్రభుత్వము కూడా ఎలాంటి కండిషన్ లేకుండానే రుణమాఫీ చేయడం వలన రైతులందరికీ మాఫీ వర్తించినది. రైతు పక్షపాతి అయిన మన ప్రభుత్వం పాసుబుక్ ఆధారంగా కాకుండా బ్యాంకులో పంట రుణాలు తీసుకున్నటువంటి అందరికీ రుణమాఫీ వర్తించే విధంగా ప్రయత్నం చేయాలని కోరినాము మంత్రివర్యులు స్పందిస్తూ ఇది జన్యున్ విషయం ఇది స్టేట్ లెవల్లో ఉంది ఈ విషయాన్ని ప్రభుత్వం చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చినారు వెంటనే స్పందించి హామీ ఇచ్చినటువంటి మంత్రి కి ఏజెన్సీలోని రైతులందరి తరఫున కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశామని తెలిపారు.

ఇక నుంచి వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

- జాప్యం లేకుండా చర్యలు చేపడతాం

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో 201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140 మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20 లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా దబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

విపక్షానిది అవివేకం..

కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హస్తం మనందరి నేస్తం
జై కాంగ్రెస్
జై జై కాంగ్రెస్

18 మందికి ఇళ్ల పట్టాలు అందజేత

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి లో చాలా ఏళ్ళ క్రితం డబల్ బెడ్రూం గృహాలు పొందిన పేదలకు ఇంతవరకు పట్టాలు దక్కకపోవడంతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో వాటిని మంజూరు చేయించారు. ఈ క్రమంలో ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి 18 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపి.. ఆనందం వ్యక్తం చేశారు.

ముస్తఫాను ఓదార్చిన మంత్రి పొంగులేటి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా తండ్రి ఘని అనారోగ్యంతో ఆదివారం ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందగా.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొ%శీ%గులేటి శ్రీనివాసరెడ్డి ముస్తఫా ను ఓదార్చారు. హాస్పిటల్ కు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్తఫా, ఆయన సతీమణి, కార్పొరేటర్ రఫీదా బేగం కు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మియా భాయ్, యువజన నాయకులు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నగర్ కాలనీ లో రేణుక ఎల్లమ్మ ఘనంగా బోనాల జాతర



మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో భగత్ సింగ్ నగర్ కాలనీ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోనాల జాతర సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కార్పొరేషన్ లో ప్రజలు అందరికీ కలగాలని మరియు సుఖశాంతులతో ఉండాలని ఎలాంటి సీజనల్ ఆంట్టు వ్యాధులు బారిన పడకుండా అమ్మవారు ప్రజలని కాపాడాలని భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ప్రభుత్వం తరఫున పట్టాలు ఇవ్వాలని సొంత పక్క ఇల్లు నిర్మించుకోవాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇస్తారి, సోమరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి. హెచ్ మొగులయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, అధ్యక్షులు దండు మణిదీప్, కాలనీవాసులు నరేష్, మల్లేష్ ,మహిపాల్, రాజమ్మ, లింగయ్య, స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

బి.ఆర్.ఎస్ పార్టీ యువనేత కార్తీక్ రెడ్డిని కలసిన మణికొండ యువకులు

రాజేంద్రనగర్ తెలంగాణ ముచ్చట్లు : రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మణికొండ మునిసిపాలిటీ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘం శ్రీకాంత్ ఆద్వర్యంలో యువజన విభాగం కార్యకర్తలు పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని, ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మునిసిపాలిటి లో పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేశారని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని తెలిపినారు, చర్చలలో భాగంగా ఇక్కడికి విచ్చేసిన యువజన విభాగం మొత్తం పార్టీ కొరకై అన్నివేళలా అందుబాటులో ఉంటుందని, మణికొండలో సీనియర్ నాయకులకు కొదువలేదని ప్రస్తుతం సీతారాం ధూళిపాళ అందరికి అందుబాటులో ఉంటున్నారని తెలియచేయడం జరిగింది, యువ నేతను కలిసిన వారిలో మల్లపురం శ్రీనివాస్, పుట్టపాగ ఎల్లాస్వామి, మహేష్ యాదవ్, శివ ముదిరాజ్ , చిన్నపగా హుస్సేన్, తిరుపతి, గట్టు చంద్రశేఖర్ గౌడ్, రవికుమార్, రవి ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, మహారాన సతీష్, జి.బాలకృష్ణ, శ్రీనివాస్, ఉదయ్, రామాంజీ, బి.భాస్కర్, బి.తరుణ్, సంఘం ప్రశాంత్, అరుణ్, శ్రీకర్, నితీష్, మనోజ్, అనిల్, ఆదర్శ్, గణేష్, భరత్, చందు, లింగేశ్వర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శంషాబాద్ సబ్ రిజిస్టార్ ప్రణయ్ కుమార్ బదిలీ

రాజేంద్రనగర్ తెలంగాణ ముచ్చట్లు : శంషాబాద్ సబ్ రిజిస్టార్ గా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్ కుమార్ బదిలీ అయ్యారు. విధినిర్వహణలో ప్రణయ్ కుమార్ అందరితో కలసిమెలసి ఉండేవారని పలువురు డాక్యుమెంట్ రైటర్స్ అభినందించారు అలాగే ఈమెరకు బదిలీ ఐనా ప్రణయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ప్రణయ్ కుమార్ ను సన్మానించిన వారిలో శంషాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ డాక్యుమెంట్ రైటర్స్ హేమంత్ రెడ్డి సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి రవి కరుణాకర్ రెడ్డి నరేష్ శ్రీశైలం సంతోష్ వినయ్ రెడ్డి ప్రవీణ్ జగన్ మాజీద్ షరీఫ్ అస్గర్ ప్రకాష్ భాస్కర్ సిద్దు రాహుల్ శీను ప్రకాష్ మల్లేష్ చందు పవన్ శేఖర్ అఖిలేష్ ఆమెన్ వాహెద్ నరేష్ అరవింద్ ప్రదీప్ నాగరాజు ప్రస్తుతం పి రమాదేవి జాయింట్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఆర్వో హైదరాబాద్ నుండి సబ్ రిజిస్టర్ ఆఫీస్ శంషాబాద్ కు రావడం జరిగింది.

పశువుల దాణా పంపిణీ

రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్, తెలంగాణ ముచ్చట్లు : గోదావరి వరదలు కారణంగా! రేఖపల్లి గ్రామపంచాయతీలోని పశు సంపద ఎక్కువగా ఉంది.రేఖపల్లి, గొల్లగూడెం,అన్నవరం,ఉమ్మడివరం, గ్రామాలలో ఉన్న గేదెలు ఆవులు గత 20 రోజులుగా గోదావరి వరదల వలన పశువులకు మేత లేకపోవడం వలన ప్రభుత్వానికి విన్నవించగా ప్రభుత్వం సమకూర్చిన పశువుల దాణాను ఆదివారం సర్పంచ్ పూనెం సరోజిని,చేతుల మీదుగా దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు ఇవ్వటం జరిగినదన్నారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ జిల్లాకమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, చిన్నమట్టపల్లి ఎం.పి.టి.సి,ప్రదీప్ కుమార్,మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు,సోల యేసు, మోఢెం వెంకన్నబాబు,పినబోయిన శ్రీను,మోడెం రాము,సోల వరహాలరావు,మాణికల నరేంద్ర కుమార్,నాగేశ్వరరావు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగిర్ కురుమ సంఘము సమావేశం

రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం ఆదివారం బండ్లగూడ సంధ్యా నగర్ కాలనీలో నిర్వహించారు ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు తాంద్ర రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లో సంఘం మరింత బలోపేతం కోసం తగు సూచనలను సలహాలను అందించాలని కోరారు. సంఘం అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు ఇందుకు సంబంధించిన పూర్తి ప్రణాళికను త్వరలో సిద్ధం చేయనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా బస్తీలు కాలనీలు అపార్ట్మెంట్లో శరవేగంగా నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. వివిధ ప్రాంతాలనుండి ఇక్కడ నివాసలు కొనుగోలు చేసి ఉంటున్న వారి పూర్తి వివరాలను సేకరించి సంఘం సభ్యులుగా చేర్చాలని సూచించారు. ప్రతి సంఘం సభ్యుడు వారానికి ఒక రోజైనా సంఘం అభివృద్ధి కోసం కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ లు కె నరేష్, మల్లేష్ పి రమేష్,జనరల్ సెక్రటరీ లుకె లక్ష్మణ్. %జా% విట్టలయ్య కె సత్యా నారాయణ, కె సత్యనారాయణ(ఆర్టీసీ),కార్యవర్గ సభ్యులు ఎం .జగదీష్. డి బాలకృష్ణ,కె . అనిల్ కె . సతీష్,ఏ సాయికాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు : మహిళాసమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ, మహిళాచైతన్యానికి స్ఫూర్తిగా నిలుస్తూ, మహిళా కాంగ్రెస్ ను జిల్లాలో ఒక శక్తిగా తయారు చేసారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న. దేవి ప్రసన్న నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో ముఖ్యపాత్ర పోషించింది. 10 సంవత్సరాలు అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ, బి ఆర్ఎస్ నియంతృత్వ పోకడలను నిర్బంధాలను, అణిచివేతను, అక్రమ కేసులను సహిస్తూ భరిస్తూ భయపడకుండా ఎదురు నిలిచి మహిళా కాంగ్రెస్ 240 కార్యక్రమాలను ఈ మూడు సంవత్సరాల కాలంలో చేపట్టింది. కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో కాంగ్రెస్ సిద్ధాంతాలను తూచా తప్పకుండా కట్టుబడితో పనిచేస్తూ ఇటు ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తూ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా విజయ కేతనం ఎగురవేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న దేవిశ్రీ ప్రసన్నకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పీర్జాదిగూడలో వైభవంగా బోనాలు

- ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన బోనాల వేడుకలలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూరు మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అంతకుముందు మేయర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా పీర్జాదిగూడలో బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..పూర్వతరతరాలుగా వస్తున్న సంప్రదాయాల్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా అందరూ కలిసికట్టుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, జావేద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, శంకర్ రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమత్తు పనులను పరిశీలించిన స్థానిక మాజీ సర్పంచ్ ఎద్దునగేష్ యాదవ్

శామీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు : తుంకుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులోని ద్వారక పూరీ, బాలాజీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతల మాయమై వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న దృష్ట్యా స్థానిక కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి ఆదేశానుసారం స్థానిక మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్ కాలని వాసులతో ఆదివారం రోడ్డు మరమ్మత్తు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలని వాసులతో తుంకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ ఏడవ వార్డులో అన్నారు.

ప్రజాసేవలో జె.కె.సి.టీ. ట్రస్ట్

- సోకేలేరు వాగు వద్ద మట్టి తొలగింపు

- ట్రస్టు సేవలు అద్భుతం



వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్, తెలంగాణ ముచ్చట్లు : చింతూరు,వరరాచంద్రాపురం, రెండు మండలాలకు మధ్య ఉన్న సోకులేరు,వాగుపై గతవరదల కారణంగా రోడ్డుపై సుమారుఆరు అడుగుల ఇసుకమేట వేయడంతో! రాకపోకలకుతీవ్రఅంతరాయం కలిగింది.కోడేరు,నరసింగపేట, ముకునూరు,ఉలుమూరు,తదితర గ్రామాలప్రజలు సోకులేరు వద్ద మట్టిని,తొలగించి రవాణాసౌకర్యం కలిగించాలని స్థానిక ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ కు సమాచారం ఇవ్వడంతో జె.కె.సి.టీ. ట్రస్ట్ సిబ్బందిని జె.సి.బి,ని తక్షణమే సోకులేరు వద్దకు పంపి ఆరు అడుగుల మేట వేసిన ఇసుకను సుమారు రెండు గంటలు పాటు శ్రమించి,జె.సి.బి,తో ఇసుక మేటను,తొలగించడంజరిగింది. రవాణా సౌకర్యం కల్పించడంపై స్థానికులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించారు. అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జె.కె సి.టీ,ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్,ఎం.డి అబ్రార్,షారుక్, ఆబీద్,తదితరులుపాల్గొన్నారు.

కారుకొండ-పోస్ట్ ఆఫీస్ సెంటర్ బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

సింగరేణి సిఎండిని కలిసి రిప్రజెంటేషన్ అందించిన కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి

తెలంగాణ ముచ్చట్లు : బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వాహ్నంగా మారిన ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డులు కలిపే కారుకొండ–పోస్ట్ ఆఫీస్ వరకు వున్న సింగరేణి రోడ్డును తక్షణమే పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరాంను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి భవన్లో సిఎండిని కలిసిన కూనంనేని వినతిపత్రం అందించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యం వందలాదిగా బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చోచేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్ట్ నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. తన ప్రతిపాదనపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరి చేసి రోడ్డు పునర్నిర్మాణపనులు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు.

దమ్మపేట సెంటర్–కుంటినాగులగూడెం రోడ్డు పనులు చేపట్టండి

అద్వాహ్నంగా మారిన పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని రోడ్డు పనులు చేపట్టాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు.

Publisher, Printer, Owner Bollepaka Rajesh, H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
TELTEL12273 Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com